క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట ఎస్సీ సెల్ చైర్మన్‌గా రమేశ్



సన్మానిస్తున్న నాయకులు

జమ్మికుంట: టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతం కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట ఎస్సీ సెల్ చైర్మన్‌గా బిజిగిరిషరీఫ్ గ్రామానికి చెందిన రాచపల్లి రమేశ్‌ను నియమించడం పట్ల నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేశ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం రమేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షుడు వెంకన్న, నాయకులు అశోక్, మడిపల్లి అశోక్, బండి శంకర్, శ్రీనివాస్, రంజీత్, అంకుష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

28న ఆలయం మూసివేత

ఇల్లందకుంట: ఈ నెల 28న చంద్రగ్రహణం నేపథ్యంలో శనివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంతో పాటు గ్రామ దేవాలయాన్ని మూసివేయనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు గమనించాలని కోరారు. 29వ తేదీన ఉదయం మహా సంప్రోక్షణ అనంతరం స్వామివార్లకు యథావిధిగా పూజలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

ఏటా పడిగాపులే..!

- మొదలైన వరికోతలు
- ప్రారంభానికి నోచుకోని కొనుగోలు కేంద్రాలు
- పేరుకుపోతున్న ధాన్యంరాశులు
- అకాల వర్షాలతో ఇబ్బంది అనే భయాందోళనలో రైతులు
- ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవడానికి మొగ్గు

గంగాధర: ఆరుగాలం శ్రమించి, కష్ట నష్టాలకు ఓర్చి పండించిన పంటను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకోవడానికి రైతులకు పడిగాపులు తప్పడం లేదు. వారం రోజుల క్రితం మండలంలో వరి కోతలు మొదలయ్యాయి. ధాన్యం ఆరబెట్టడానికి పొలాల వద్ద కల్లాలు లేక ఇళ్ల వద్ద స్థలం కరువై గతంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద, ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ చదును చేసి ధాన్యం ఆరబోస్తున్నారు. కోతలు ముమ్మరమయ్యే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయాలని రైతులు కోరుతున్నారు.

33 గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు

మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో వానాకాలం, యాసంగిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. గంగాధర, కురిక్యాల సహకార సంఘాల ఆధ్వర్యంలో, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఐకేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తారు. ఈ వానాకాలం వరి కోతలు మొదలైనా ఇప్పటివరకు కేంద్రాల ప్రారంభానికి సంబంధించి అధికారికంగా ఎటువంటి సమాచారం లేదు.



కురిక్యాలలో ఆరబోసిన ధాన్యం

మండలంలో పెరిగిన సాగు విస్తీర్ణం

మండలంలో నారాయణపూర్ రిజర్వాయర్‌తో పాటు వరదకాలువ ద్వారా చెరువులు, కుంటలు నిండి భూగర్భ జలాలు పెరగడంతో నాలుగైదేళ్లుగా మండలంలో వరిసాగు విస్తీర్ణం పెరిగింది. గతంలో పదివేల ఎకరాలు దాటని వరిసాగు ప్రస్తుతం రెండింతలైంది. ఈ వానాకాలం గతంలో కన్నా సాగు విస్తీర్ణం పెరిగింది. గతేడాది వానాకాలం 18,738 ఎకరాల్లో వరిసాగు చేశారు. ఈసారి ఇరవై వేల ఎకరాల్లో సాగు చేయగా దిగుబడి సుమారు ఐదు లక్షల క్వింటాళ్లకుపైగానే వస్తుందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరించనున్నామని తెలిపారు.

వ్యాపారులకు అమ్మకం

గత సీజన్ కంటే మద్దతు ధర పెంచినప్పటికీ రైతులు ప్రైవేటు వ్యాపారులకే ధాన్యం అమ్మడానికి మొగ్గు చూపుతున్నారు. గతంలో క్వింటాల్ రూ.2,060 ప్రస్తుతం మద్దతు ధర‌పై ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాచారం లేదు. పలువురు రైతులు క్వింటాల్ రూ.1,650 వ్యాపారులకు అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే క్వింటాల్‌కు సుమారు రూ.నాలుగు వందల వరకు రైతులకు ఖర్చుకాగా డబ్బులకు నెలల తరబడి పడిగాపులుకాశారు. అందుకే ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకోవడానికి మొగ్గు చూపుతున్నారు.

పడిగాపులు కాస్తున్నాం



పంట కోసి ధాన్యాన్ని గతంలో సేకరించిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పోసి పడిగాపులు కాస్తున్నాం. కేంద్రం ప్రారంభానికి ఇంకెంత సమయం పడుతుందో, అకాల వర్షాలకు ఇబ్బంది పడాల్సి వస్తుంది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి.

– సాయిల్ల అనిల్, రైతు

కొనుగోళ్లు ప్రారంభించాలి



కొనుగోలు కేంద్రాలు ధాన్యంతో నిండిపోతున్నాయి. కేంద్రాలు ప్రారంభించిన తరువాత సైతం తాలు, తడి, అంటూ మరిన్ని రోజులు జాప్యం చేస్తారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఎటువంటి వంకలు పెట్టకుండా ధాన్యం తూకం వేయాలి.

– మడుపు లింగారెడ్డి, రైతు, కురిక్యాల ఎంపీటీసీ

సమాచారం లేదు



ఏటా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తాం. దాదాపు 5.50 లక్షల క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉంది. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి సమాచారం లేదు.

– శ్వేత, వ్యవసాయ అధికారి

మందుబాబులకు అడ్డాగా పాఠశాల ఆవరణ



సీస ముక్కలను చూపుతున్న విద్యార్థులు

శంకరపట్నం: మండలంలో మెట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల మందుబాబులకు అడ్డాగా మారింది. మద్యం సేవించి ఖాళీసీసాలను పగులగొట్టారు. దసరా సెలవుల అనంతరం గురువారం పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు మద్యం సీసా ముక్కలను ఏరివేశారు. మందుబాబులపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు సంబంధిత అధికారులను కోరారు.

నేడు మండల సభ

చొప్పదండి: చొప్పదండి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం నిర్వహించనున్నామని ఎంపీడీవో స్వరూప తెలిపారు. ఎంపీపీ చిలుక రవీందర్ అధ్యక్షతన జరిగే సమావేశానికి వివిధ శాఖల అధికారులు, సభ్యులు, ఆహ్వానితులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

'ఆరోపణలు అవాస్తవం'

సైదాపూర్: సర్పంచ్‌గా కొనసాగుతూ, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నానని గిట్టనివారు చేస్తున్న ఆరోపణలను సైదాపూర్ సర్పంచ్ చందా శ్రీనివాస్ గురువారం విలేకరుల సమావేశంలో ఖండించారు. సైదాపూర్‌లో అంగూర తోటలో సర్వే నెం.111ఆ లో 32 గుంటలు కూతురు నర్సింహారెడ్డి దగ్గర కొనుగోలు చేశానని, ప్రభుత్వానికి దానంగా ఇచ్చిన భూములను ఆక్రమించుకున్నట్లు చేస్తున్న ఆరోపణలు నిజంకాదన్నారు.

అభివృద్ధికే పట్టం కట్టండి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట: అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి పట్టం కట్టాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నగురం, నాగారం, పాపక్కపల్లి గ్రామాల్లో పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అన్నివర్గాలకు మేలు జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ బీఆర్‌ఎస్‌ను ఆశీర్వాదించాలని కోరారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

మోతె కాలువల నిర్మాణంతో
30 వేల ఎకరాలకు సాగునీరు

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

రామడుగు: మోతె కాలువల నిర్మాణంతో 30 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. మండలంలోని మోతె, గోలిరామయ్యపల్లి, కోరటపల్లి, షానగర్, పందికుంటపల్లి, కుర్మపల్లి, కిష్టాపూర్ గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచార నిర్వహించారు. గత ప్రభుత్వాలు రూ. వెయ్యి కోట్లతో మోతె ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని చూచిస్తే 11 గ్రామాలు ముంపునకు గురయ్యేవని, ఇప్పుడు ఏలాంటి ముంపులేకుండా కాలువలతో సాగునీటి సౌకర్యం కల్పించే పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. మరో అవకాశమిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానన్నారు. పేదలకు అనుగుణంగా బీఆర్‌ఎస్ మేనిఫెస్టో ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్‌రెడ్డి, రామడుగు, కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్లు వీర్ల వేంకటేశ్వర్‌రావు, ఒంటెల మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, జూపాక మునీందర్, గంట్ల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలి



మాట్లాడుతున్న బండ శ్రీనివాస్

హుజూరాబాద్: అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అడ్డుపడుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. సంక్షేమ పథకాలను ఆపాలంటూ కేంద్రానికి విన్నవించడం తెలంగాణపై వారికి ఉన్న కపటప్రేమ బయటపడుతుందన్నారు. కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేకపోతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలు ఎన్నికల్లో గెలవడానికి కోసమేనని అన్నారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టో చూసి కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. సమావేశంలో నాయకులు రవీందర్‌రావు, సురేందర్ రెడ్డి, చింత శ్రీనివాస్,అశోక్ ,సంగెం ఐలయ్య, కొలిపాక సమ్మన్న,జిగురు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జంగ్ తెలంగాణ

నినాదాలతో మార్మోగిన తిమ్మాపూర్



కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్: మండలంలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. దాదాపు దశాబ్దకాలంగా బీఆర్‌ఎస్‌కు సేవలు చేసిన సీనియర్ నాయకులు పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. ఎంత కష్టపడినా పార్టీలో గుర్తింపు లేకపోవడం, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పట్టించుకోకపోవడంతో పార్టీ వీడుతున్నారు. మండల కేంద్రానికి చెందిన భారత జాగృతి మానకొండూరు నియోజకవర్గ కన్వీనర్ పోలు రాము, పోలు రమేశ్‌తోపాటు పలువురు యువకులు గురువారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. తిమ్మాపూర్ స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కవ్వంపల్లి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు సుమారు 500 మందితో తిమ్మాపూర్ స్టేజ్ నుంచి గ్రామంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. జై కాంగ్రెస్ నినాదాలతో తిమ్మాపూర్ మార్మోగింది. కవ్వంపల్లి మాట్లాడుతూ.. పోలు రాము చేరికతో యువతలో జోష్ ఉంటుందన్నారు, అబద్ధపు మాటలతో ప్రజలను మోసం చేసిన బీఆర్‌ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. పదేళ్లుగా దోచుకున్న డబ్బుల సంచులతో నాయకులు మరోసారి మోసం చేయడానికి వస్తారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి నాయకులు ఎస్.ఎల్ గౌడ్, గంకిడి లక్ష్మారెడ్డి, బండారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, లింగమూర్తి, సమద్, అనిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



తిమ్మాపూర్‌లో నాయకుల బైక్ ర్యాలీ

నిరసనలు, దిష్టిబొమ్మ దహనం



తిమ్మాపూర్: నిరసన తెలుపుతున్న రావుల రమేశ్, దేవేందర్‌రెడ్డి, నాయకులు

తిమ్మాపూర్: రైతుబంధు నిలిపివేయాలని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు నుస్తులాపూర్ స్టేజీ వద్ద నిరసన తెలిపారు. రేవంత్‌రెడ్డి రైతుల పాలిట శాపంగా మారాడన్నారు. పెట్టుబడి సాయం కొత్తగా ఇచ్చేది కాదని, ఈసికి ఫిర్యాదు చేయడం హేయమైన చర్య అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతు ద్రోహులని, రాబోయే ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ దిష్టిబొమ్మలు దహనం చేశారు. వైస్ ఎంపీపీ వీరారెడ్డి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

జమ్మికుంట: రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ లేక రాయడాన్ని నిరసిస్తూ మండలంలోని వావిలాల గ్రామంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతుల గోస తీర్చేందుకు సీఎం కేసీఆర్ రైతుబంధు పథకం ప్రవేశపెట్టారని అన్నారు. కేడీసీసీ వైస్ చైర్మన్ రమేశ్, జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్‌శ్యామ్, సర్పంచ్ శ్రీలత సత్యనారాయణ, ఎంపీటీసీ మల్లేశం, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, బీఆర్‌ఎస్ గ్రామఅధ్యక్షుడు సంపత్, ఉపాధ్యాక్షుడు సదానందం పాల్గొన్నారు.

గన్నేరువరం: కాంగ్రెస్ దిష్టిబొమ్మను మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు దహనం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ రైతుల శ్రేయస్సు కోసం రైతుబంధు పథకం అమలు చేస్తుండగా పథకాన్ని ఆపమని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు వినతి పత్రం అందజేయడం దారుణమన్నారు. రైతులు బాగుపడితే ఓర్వ లేని కాంగ్రెస్ పార్టీని ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, మునిస్పల్ చైర్ పర్సన్ రాధిక, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఐలయ్య, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: రుణమాఫీ, రైతుబంధు నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు మండల కేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ తీరుకు నిరసనగా కేశవపట్నంలో రాస్తారోకో నిర్వహించారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, నాయకులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లో....



గన్నేరువరంలో...

సంక్షేమ పథకాలే గెలుపునకు దోహదపడతాయి

చిగురుమామిడి: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఎన్నికల్లో గెలుపునకు దోహదపడతాయని రైతుబంధు జిల్లా కమిటీ సభ్యుడు సాంబారి కొంరయ్య అన్నారు. గురువారం చిగురుమామిడిలో మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తలేదని, గులబ్గర్గా రైతులు జోగులాంబ గద్వాల జిల్లాలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ కోతలను ఎత్తిచూపుతూ 200 మంది రైతులు కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించారని గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్‌ఎస్‌కే ఓటువేయాలని కోరారు.

'ఈసీకి ఫిర్యాదు హాస్యాస్పదం'

చిగురుమామిడి: రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం హాస్యాస్పదమని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మల్లేశం అన్నారు. గురువారం చిగురుమామిడిలో మాట్లాడారు. పెట్టుబడి సాయం అందకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు రైతులను ఎలా ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏమి చేయకపోగా ప్రత్యేక రాష్ట్రంలో పథకాన్ని ఆపడం ఏంటని, రైతులపై ఫిర్యాదులు చేసే కాంగ్రెస్‌కు ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్తారని మల్లేశం జోస్యం చెప్పారు.

మేడిపల్లి ఆధ్వర్యంలో చేరిక

గంగాధర: గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంగాల పరందాములు బీఆర్‌ఎస్ నుంచి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.



'కాంగ్రెస్ అమ్ముడుపోయే పార్టీ'

మానకొండూర్: కాంగ్రెస్ అమ్ముడుపోయే పార్టీ అని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు ఆరెపల్లి మోహన్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం మాట్లాడారు. సోషల్ మీడియాలో తనపై కొందరు లేనిపోని పోస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌లో గెలిచిన 12 మంది ఎమ్మెల్యేలు బీఆర్‌ఎస్‌లో చేరినప్పుడు రేవంత్‌రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి మేలు చేస్తున్నాననే పోస్టుల్లో వాస్తవం లేదన్నారు. కేసీఆర్ దయతో రసమయి బాలకిషన్ మానకొండూర్ ఎమ్మెల్యేగా గెలుపొంది ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. పీఆర్పీ నుంచి కవ్వంపల్లి సత్యనారాయణ వచ్చారని తెలిపారు. మానకొండూరు ఎమ్మెల్యే బీజేపీ నుంచి గెలుస్తానన్నారు, కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని, డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అనవసరంగా మాట్లాడితే కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులకు బీజేపీ కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, జిల్లా నాయకులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, జగన్మోహన్ రెడ్డి, మాడ వెంకటరెడ్డి, ఇనుకొండ నాగేశ్వరరెడ్డి, జగదీశ్వరాచారి ఉన్నారు.



మాట్లాడుతున్న ఆరెపల్లి మోహన్

సభ్యత్వ నమోదు ప్రారంభం

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని పలు రైస్‌మిల్లుల్లో సీఐటీయూ అనుబంధ రైస్‌మిల్ ఆపరేటర్స్ ఆల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, జనరల్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు అందడం లేదని, కార్మికులు ప్రమాదాలకు గురైతే, యాజమాన్యాలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని, కార్మికులకు సీఐటీయూ అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆపరేటర్స్ యూనియన్ అధ్యక్షుడు ప్రతాప్ శ్రీనివాస్, సమ్మయ్య, రవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్న శంకర్

బీఆర్‌ఎస్ హామీలు మోసపూరితం

శంకరపట్నం: బీఆర్‌ఎస్ ఎన్నికల హామీలు ప్రజలను మరోసారి మోసం చేసేలా ఉన్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ఆరోపించారు. 2014, 2018 ఎన్నికల్లో ప్రకటించిన హామీలు నెరవేర్చలేదన్నారు. రైతుబంధు పేరిట సబ్సిడీ పథకాలు తొలగించారని, పేదలకు మూడెకరాలు, అర్హులకు రేషన్‌కార్డులు, డబుల్‌బెడ్ రూమ్‌లు అందలేదన్నారు. బీఆర్‌ఎస్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరని అన్నారు. ఈకార్యక్రమంలో రాజిరెడ్డి, వాసుదేవ్, రాజు, లింగారెడ్డిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వాసుదేవరెడ్డి